క్లుప్తంగా

విద్యారణ్య భారతి స్వామికి పుస్తకం అందజేత



సుభాష్‌నగర్ : 'సంపర్క్ సే సమర్థన్ కార్యక్రమం లో భాగంగా సోమవారం నగరంలోని ప్రముఖ పూజారి ప్రణవ్ నివాసానికి విచ్చేసిన జగద్గురు శంకరాచార్య శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానాధీశులు శ్రీ విద్యారణ్యభారతీ స్వామికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాల గురించి వివరించారు. తొమ్మిదేళ్ల పాలనపై రూపొందించిన పుస్తకాన్ని సూర్యనారాయణ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

నోట్‌బుక్కులు, పెన్నుల వితరణ



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని రామేశ్వర్‌పూర్ తండా ప్రాథమిక పాఠశాలలోగల విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం మాలోత్ రవీందర్ నోట్‌బుక్కులు, పెన్నులు, టై, బెల్ట్‌లు సోమవారం వితరణ చేశారు. సర్పంచి లక్ష్మీ రంగారావు, ఎస్‌ఎంసీ చైర్మన్ అమృత్ నాయక్, ఉపాధ్యాయురాలు భారతి, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో సఖి శిక్షణ శిబిరం



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని కంజర్ శివారులోగల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో సోమవారం సఖి శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి మాధవీలత మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ వాయిస్ ఫర్ గర్ల్స్ శిబిరాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థకు చెందిన ఆరుగురు కౌన్సిలర్లు శిబిరం నిర్వహిస్తున్నారన్నారు. వివిధ జిల్లాల నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల పా ఠశాలల నుంచి సుమారు 180 మంది విద్యార్థినులు శిక్షణ పొందుతున్నారన్నారు.

కవి చెన్న శంకర్‌కు పురస్కారం

నిజామాబాద్ సిటీ : చిమ్నీల క్షేత్రంలో ప్రతిరోజు తనదైన శైలిలో ఒక చిమ్నీ వెలిగిస్తూ రాసిన చెన్న శంకర్‌కు తెలుగు సాహిత్య కృషిని ప్రశంసిస్తూ శ్రీహంసవాహిని సాహిత్య కళాపీఠం చిమ్నీ భూషణ పురస్కారం 2023 ప్రదానం చేసింది. చిమ్నీ సృష్టికర్త జాదవ్ పుండలిక్ రావు రూపొందించిన చిమ్నీలు తెలుగు సాహిత్య ప్రక్రియలో శంకర్ 700లకుపైగా కవితలు రాశారు.

హైదరాబాద్‌కు తరలిన ప్రజాపంథా శ్రేణులు



సిరికొండ : మండలానికి చెందిన సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ శ్రేణులు సోమవారం హైదరాబాద్ తరలివెళ్లారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి డీవీకె తొలి వర్ధంతి వేడుకలో పాల్గొనడానికి వెళ్లినట్లు పార్టీ నాయకుడు పిట్ల రామకృష్ణ తెలిపారు. సాయారెడ్డి, నారాగౌడ్, లింబాద్రి, రాములు,రమ,సంతోష్,కిషన్ తదితరులున్నారు.

హ్యాండ్ బ్యాగ్ అప్పగించిన వ్యక్తికి అభినందన



ఖలీల్‌వాడి : మార్గమధ్యంలో దొరికిన హ్యాండ్ బ్యాగ్‌ను అప్పగించిన షేక్‌హైదర్‌ను ఇన్‌చార్జి సీపీ ప్రవీణ్‌కుమార్ సోమవారం అభినందించారు. మోపాల్ మండలంలోని సిర్పూర్‌కు చెందిన షేక్ హైదర్‌కు ఈనెల 23న బాసర, యంచ మార్గంలో లేడీస్ హ్యాండ్ బ్యాగ్ దొరకడంతో దానిని స్థానిక పీఎస్‌కు అప్పగించిన విషయం విదితమే. అందులో 8 తులాల బంగారం, రూ.20వేల నగదు ఉండగా వాటిని భద్రంగా తీసుకొచ్చి పీఎస్‌లో అందజేశారు. పోలీసులు ఎంక్వైరీ చేసి నగరానికి చెందిన శ్రీనివాసరావుకు బ్యాగ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా షేక్ హైదర్‌ను ఇన్‌చార్జి సీపీ తన కార్యాలయంలో సత్కరించి, ప్రశంసాపత్రం ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు మధుసూదన్ రావు (అడ్మిన్), గిరిరాజు (ఏ.ఆర్), ఏసీపీ కిరణ్ కుమార్, ఏబీ్బ సీఐ శ్రీశైలం తదితరులు ఉన్నారు.

మాపై ఎందుకీ వివక్ష..

- నగరం నడిబొడ్డున ఉన్నా అభివృద్ధిలో సున్నా..
- తీవ్ర ఇబ్బందుల మధ్య శ్రీనివాస కాలనీ వాసుల జీవనం
- తమను పట్టించుకోవాలని వేడుకోలు



శ్రీనివాస కాలనీలో అధ్వానంగా ఉన్న అంతర్గత రోడ్లు

నిజామాబాద్ సిటీ : నగరంలో శివారు కాలనీల్లోనూ సీసీ రోడ్లు, అద్భుతంగా డ్రెయినేజీల నిర్మాణం జరుగుతున్నప్పటికీ నగరం నడిబొడ్డున బస్వాగార్డెన్ ప్రాంతంలో ఉన్న శ్రీనివాస కాలనీలో మాత్రం సమస్యలు తాండవం చేస్తున్నాయి. శ్రీనివాస కాలనీ(బస్వాగార్డెన్ ప్రాంతం)లో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీలు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. కాలనీలో ప్రజలకు కనీస మౌలిక వసతులు లేకపోవటంతో ప్రజాప్రతినిధులు, అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఏళ్ల తరబడి ఇళ్లు నిర్మించుకుని ఉంటున్న తమకు ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించటంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నగర అభివృద్ధికి వందలాది కోట్లు ఖర్చు పెడుతున్నప్పటికీ తమ కాలనీలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవటంతో నిరుత్సాహంగా ఉన్నారు. నగరంలో అన్నికాలనీలలో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మిణం అవుతుంటే మా కాలనీలో ఎందుకు పనులు చేయటంలేదని ప్రశ్నిస్తున్నారు. తాము కూడా మున్సిపల్ కార్పొరేషన్‌కు అన్ని విధాల పన్నులు చెల్లిస్తున్న కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించక పోవటంతో తాము ఎన్నాళ్లు కష్టాలు ఎదుర్కోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీలు లేక ఇండ్లలోని మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయని, ఈ నీరు భూమిలోకి దిగి బోరు నీళ్లు కలుషితం అవుతున్నాయని అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే కాలనీలో డ్రెయినేజీలు నిర్మించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆటోలు కూడా రావట్లేదు..

కాలనీలో సరియైన రోడ్లు లేకపోవటంతో ఆటోలు కాలనీలోకి రావటంలేదు. ప్రధాన రోడ్డుపైనే దింపుతుండటంతో వృద్ధులు నానా అవస్థలు పడుతూ నడుచుకుంటు వెళ్లవలసి వస్తోందని అంటున్నారు. కనీసం మొరం రోడ్డు లేదా, సీసీరోడ్లు నిర్మించాలని కోరుతున్నారు. కాలనీలో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే అంబులెన్స్ రాని పరిస్థితి నెలకుని ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

తక్షణమే రోడ్లు వేయాలి



శ్రీనివాస కాలనీలో రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నాం. సరియైన రోడ్లు లేక కనీసం ఆటోలు రాని పరిస్థితి నెలకుని ఉంది. నగరంలో ఎటుచూసిన బీటీ, సీసీరోడ్ల నిర్మాణాలు పనులు జరుగుతున్నాయి. మా కాలనీలో కూడ పనులు చేపట్టాలి. – రాము, శ్రీనివాస కాలనీ

మురుగునీరు ఇళ్లలోకి..



కాలనీలో సరియైన డ్రెయినేజీలు లేక పోవటంతో ఇండ్లలోని మురుగునీళ్లు ఇండ్ల చుట్టూ భూమిలోకి ఇంకిపోతున్నాయి. దీనివల్ల బోరు నీళ్లు కలుషితం అవుతున్నాయి. మురుగునీళ్లు బయటకు వెళ్లేల వెంటనే డ్రెయినేజీలు నిర్మించాలి. – భార్గవ్, అధ్యక్షుడు, శ్రీనివాస నగర్

పాఠశాలల బంద్ విజయవంతం



శంకర్‌భవన్‌లో బడిగంట కొడుతున్న కార్యకర్తలు



మోపాల్‌లో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

నిజామాబాద్ అర్బన్ : జిల్లాలో సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మనోజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల్లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా డొనేషన్ల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ఈబంద్‌లో ఏబీవీపీ విభాగ సోషల్ మీడియా కన్వీనర్ జోగు నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయికుమార్, సాయి కృష్ణ, కార్యకర్తలు ప్రసాద్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి, మోపాల్ మండలాల్లో..

డిచ్‌పల్లి/మోపాల్ : ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం మోపాల్, బోర్గాం(పి), డిచ్‌పల్లి, తదితర గ్రామాల్లో పాఠశాలలను బంద్ చేయించారు. కార్పొరేట్ పాఠశాలలను పొలిమేర వరకు తరిమికొడతానన్న సీఎం కేసీఆర్ ఆ పాఠశాలలకే కొమ్ము కాస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, పేద విద్యార్థులు చదివే పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు రవి, శివ, ప్రమోద్, మహర్షి, సృజన్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ హాకీ టోర్నీకి ఎంపిక



నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌నాగారం: జాతీయస్థాయి జూనియర్ హాకీ క్రీడా టోర్నీకి ఉమ్మడి జిల్లా నుంచి ఆరుగురు ఎంపికయ్యారు. గత సంవత్సరం ఆర్మూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల హాకీ పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టు మొదటి స్థానం కైవసం చేసుకుంది. అందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు దార్ల ప్రీతి, గంగాధరి రోహిణి ప్రియ, సుజిత, శ్రీ చందన, వెన్నెల, మమత జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. వారిని జిల్లా హాకీ సంఘం అధ్యక్షులు గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ అభినందించారు.

హాకీ సంఘం జిల్లా కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా విశాఖ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సదమస్తుల రమణ, కోశాధికారిగా పింజ సురేందర్, ఉపాధ్యక్షులుగా విద్యాసాగర్‌రెడ్డి, నరసింహారెడ్డి, హనుమంతు, హర్షవర్ధన్‌రెడ్డి, మక్బూల్(హాకీ కోచ్) ఎన్నికయ్యారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు, నాయకులు

సుభాష్‌నగర్ : నిజామాబాద్ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓమయ్య, పి నర్సింగ్‌రావు డిమాండ్‌చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి అనంతరం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. పర్మినెంట్ కార్మికులకు అక్టోబర్ నెలలో రావాల్సిన సరెండర్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ వస్తువులతో పాటు రూ. 26 వేలకు వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందించి డీటీవో, మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నరసమ్మ, నర్సింలు, సాయి, సుజాత, లలిత,రాజేందర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



ఖలీల్‌వాడి : నగరంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన 14 మందికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ట్రాఫిక్ సీఐ చందర్‌రాథోడ్ తెలిపారు. సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారితో ట్రాఫిక్ సీఐ మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. దీంతో ప్రమాదాలు జరిగితే ఇబ్బందులు ఏర్పాడుతాయని తెలిపారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం

ఖలీల్‌వాడి : కొంతకాలం క్రితం బోధన్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన డాక్టర్ పల్నాటి సమ్మయ్యని జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు అలుక కిషన్, కార్యదర్శి శేఖర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సభ్యులు, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు – మాజీ మున్సిపల్ చైర్మన్ బోధన్ ఆనంపల్లి ఎల్లయ్య తదితరులున్నారు.

కాపు మహిళ సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి



నిజామాబాద్ సిటీ : మహిళలు మున్నూరు కాపుకుల సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని టీఎస్ డబ్ల్యూసీడీసీ వైస్ పర్సన్ ఆకుల లలిత సూచించారు. సోమవారం రాత్రి నిజామాబాద్ రూరల్ మండలం ముబారక్ నగర్ మున్నూరు కాపు సంఘంలో మాజీ సర్పంచ్ క్యాతం సుజాత హన్మాండ్లు అధ్వర్యంలో మున్నూరు కాపు మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు ఐక్యంగా ఉంటూ కాపు సంఘాలను ఏర్పాటు చేస్తున్న సంఘం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మహిళలు పాల్గొన్నారు.

డీవీ కృష్ణకు ఘననివాళి



ఖలీల్‌వాడి : సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ డీవీ కృష్ణ ఆదర్శప్రాయుడన్నారు. 1969 లో లేబర్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగానికి రాజీనామా చేసి విప్లవోద్యమంలోకి వచ్చారన్నారు. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, డివిజన్ సహాయ కార్యదర్శి సాయగౌడ్, నగర కార్యదర్శి సుధాకర్, డిచ్‌పల్లి మండల కార్యదర్శి బి.మురళి, మోపాల్ మండల కార్యదర్శి గంగమల్లు, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేశ్ తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : డిచ్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్సీ, రూరల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి సోమవారం పరామర్శించారు. ధర్మారం(బి)లోని మహేష్ గౌడ్, డిచ్‌పల్లిలోని భూస సుదర్శన్, నడిపల్లిలోని టైటస్, తదితర బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. కాంగ్రెస్ డిచ్‌పల్లి మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, సాంసన్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఖలీల్‌వాడి : పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో సోమవారం పీస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి ముస్లిం యువకులు, మతపెద్దలు హాజరయ్యారు. నగరంలోని ఆరు పోలీస్‌స్టేషన్‌లకు సంబంధించిన పీఎస్ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో డిప్యూటీ మేయర్ ఇద్రిస్‌ఖాన్, కార్పొరేటర్లు షకీల్, ఖుద్దూస్, రియాజ్, సీఐలు సురేందర్‌రెడ్డి, వెంకటనారయణ, విజయ్, శ్రావణ్‌కుమార్, ఎస్సైలు సందీప్, పూర్ణేశ్వర్, సాయికుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

'మద్యానికి బానిసలను చేస్తున్నారు'



నిజామాబాద్‌నాగారం : రాష్ట్ర ప్రభుత్వం కాయకష్టం చేసే ప్రజలను మద్యానికి బానిసలుగా తయారు చేసిందని బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత విమర్శించారు. సుభాష్‌నగర్‌లోని బహుజన లెఫ్ట్ ఫ్రంట్–బీఎల్ఎఫ్ ఆఫీస్‌లో బహుజన మహిళా సంఘం జిల్లా కమిటీ జనరల్ బాడీ సమావేశంలో సబ్బని లత మాట్లాడారు. అనంతరం బహుజన మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలిగా గీతాంజలి, ప్రధాన కార్యదర్శిగా దండు జ్యోతి, ఉపాధ్యక్షురాలు ఆకుల సుజాత, సహాయ కార్యదర్శి ఎం.శోభ ఎన్నికయ్యారు.

'దళితబంధు'లో ప్రజాప్రతినిధుల జోక్యం వద్దు

నిజామాబాద్ నాగారం : రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత దళిత బంధు పథకంలో ప్రజాప్రతినిధుల జోక్యం ఉండవద్దని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ద్వారా అర్హులైన నిరుపేదలకు ఫలాలు అందించాలన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



పథకాలను వివరిస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించేందుకు ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ప్రతి బీజేపీ కార్యకర్త ఈ పథకాలను ప్రచారం చేసే బాధ్యత తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం నగనరంలోని మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా 48వ డివిజన్ కార్పొరేటర్ చందుపట్ల వనిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఉచిత రేషన్ బియ్యం, కరోనా వ్యాక్సిన్, టాయిలెట్స్, ఉజ్వల యోజన గ్యాస్ సిలిండర్లు, ఇతరాత్ర పేదలకు అవసరమయ్యే అన్ని పథకాలను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ వైఫల్యాలపై ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నామరూపాల్లేకుండా పోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. బీజేపీ నాయకులను ఆత్మీయంగా పలకరిస్తూ స్వాగతిస్తున్నారని, ప్రజల్లో మార్పు వచ్చిందనడానికి ఇంత కంటే నిదర్శనం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుక్క మధు, సీనియర్ నాయకులు రాంచందర్, భూపతి, సంజయ్, రాజు, లడ్డు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, బూర్గుల వినోద్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తేనే మేలు..



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

నిజామాబాద్ నాగారం : ప్రాణాంతకమైన క్యాన్సర్ నుంచి కాపాడుకోవడానికి ఏకైక మార్గం క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడటమేనని అందుకే క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని గైనకాలజిస్ట్ డాక్టర్ జయని నెహ్రూ అన్నారు. సోమవారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్– ఆల్ పెన్షనర్స్ యూనియన్ సంయుక్తంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాందేవ్ వాడలోని ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ మెడికల్ క్యాంపును ఆమె ప్రారంభించారు. క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలైలను ఉచితంగా చేశామన్నారు. డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, డాక్టర్ స్నేహ, వైద్య సిబ్బంది, జిల్లా వైద్య– ఆరోగ్యశాఖ సిబ్బంది క్యాంపుకు వచ్చిన 150 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ట్రస్ట్ అధ్యక్షులు శాస్త్రుల దత్తాద్రిరావు, ప్రధాన కార్యదర్శి కే.రామ్మోహన్‌రావు, కోశాధికారి ఈవిల్ నారాయణ, ప్రసాద్ రావు, అందే సాయిలు, జార్జ్, దీనసుజన, గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

28న జగన్నాథ రథయాత్రను సక్సెస్ చేయాలి



నిజామాబాద్ నాగారం : ఈనెల 28న ఇస్కాన్ కంఠేశ్వర్ ఆధ్వర్యంలో చేపట్టే జగన్నాథ రథయాత్రను సక్సెస్ చేయాలని ఇస్కాన్ ప్రతినిధి రామనంద రాయగౌరదాసు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో రథయాత్రకు సంబంధించి కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆదిపురుషమ్ ప్రభూజీ, అశోక్ ఆత్మ నితాయ్ దాస, బలరాం ఆది గురు దాస, నితాయ్ చందు సరేశ్వర దాస, స్వామి యాదవ్ ప్రభూజీ, రఘుపతి గౌడ్ ప్రభూజీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



సుభాష్‌నగర్ : నిరుపేదలైన ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిజామాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం కలెక్టరేట్‌లో ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం పలుమార్లు హామీనిచ్చిందని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిందన్నారు.

కంఠేశ్వర్ ఆలయంలో భక్తుల తాకిడి



నిజామాబాద్ సిటీ : నగరంలోని కంఠేశ్వర్ ఆలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయం గర్భగుడిలో పరమశివుడికి భక్తులు అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బిల్లా మహేష్, ఆలయ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



ఖలీల్‌వాడి : జిల్లా కేంద్రంలో జరిగిన పీవైఎల్ 8వ జిల్లా మహాసభలో నూతన ఎన్నికైన కార్యవర్గం సోమవారం ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షులు వనమాల సత్యం, ఉపాధ్యక్షులు బండమీద నరసయ్య, సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి భాస్కర్, ఎస్ వెంకటేశ్, కోశాధికారి వెల్మల్ సాగర్, కార్యవర్గసభ్యులు గంగదాస్(డిచ్‌పల్లి), కత్తుల సాయిలు, పరసా అనిల్, కల్యాణ్, సాయిలు, ఉదయ్, పెంట శ్రీనివాస్ సంజీవ్ ఎన్నికయ్యారు.

గౌడభేరికి వెళ్లిన జిల్లావాసులు

ఖలీల్‌వాడి : హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన గౌడ్‌భేరికి జిల్లా గౌడ సంఘ నేతలు వెళ్లా రు. కల్లు గీతాకార్మిక సంఘం కార్పొరేషన్ చైర్మ న్ పల్లెరవిగౌడ్‌ను కలిశారు. గౌడ కులస్తులకు గౌడ బీమా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామిగౌడ్ తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,600	వెండి (కిలో)	73,000
22 క్యారెట్స్	55,870	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	240
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్ -10.50,4.30, 1.30,10.15 అశ్విన్స్ -7.30
స్క్రీన్-2	ఆదిపురుష్(తెలుగు) -1.39,7.39
స్క్రీన్-3	ఆది పురుష్(తెలుగు)- 1.30,7.10 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆదిపురుష్(తెలుగు) 3డీ – 11.15,3.00 6.45,10.30
స్క్రీన్-2	-ఆదిపురుష్(తెలుగు)3డీ -10.15 2.00 5.45 9.30
స్క్రీన్-3	భీమదేవరపల్లి బ్రాంచి (తెలుగు)- 11.10,7.10 1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్ (హిందీ)-2.05,10.05 ఎలిమేట్(ఇంగ్లీష్)2డీ –4.50
స్క్రీన్-4	ఎలిమేట్(ఇంగ్లీష్)2డీ–11.00 కుట్ర(తెలుగు)–1.20 ది ఫ్లాష్(ఇంగ్లీష్)–3.45 భారీ తార ఘనా –(తెలుగు)–6.55 అశ్విన్స్(తెలుగు)–10.00
దేవి	అశ్విన్స్(తెలుగు)
నటరాజ్	1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్(తెలుగు)
లలితామహల్	మను చరిత్ర
విజయ్	ఆది పురుష్ (తెలుగు)